పత్రికాప్రకటన                                                    కాకినాడ, ఏప్రిల్ 11, 2018.

ఈ నెల 14వ తేదీ నుండి మే 5వ తేదీ వరకు గ్రామ స్వరాజ్ అభియాన్ కార్యక్రమంను ప్రభుత్వం ఎంపిక చేసిన 21 గ్రామాలలో అమలు చేయాలని జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా జిల్లా పంచాయతీ అధికారిని అదేశించారు .

బుధవారంనాడు కలక్టరేట్ కోర్టు హాలులో గ్రామ స్వరాజ్ అభియాన్ కార్యక్రమం అమలు పై సంబంధిత శాఖల అధికారులతో కలక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ ఎంపిక చేసిన 21 గ్రామాలసలో నూరు శాతం శాచురేషన్ గా ఏప్రిల్14 నుండి మే 5 వ తేదీ వరకు 7 కార్యక్రమాలను అమలు చేయడానికి నోడల్ అధికారులను జిల్లా స్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. గొల్లప్రోలు మండలం విజయనగరం, పెద్దాపురం మండలం వాలుతిమ్మాపురం, గండేపల్లిలోని ఎర్రంపాలెం, కోరుకొండలోని కోటికేశవరం, సామర్లకోటలోని వల్లూరు, పిఠాపురంలోని నవకంద్రవాడ, రామచంద్రపురంలోని చోడవరం, ఓదూరు, కొత్తపేట లోని గంటి, తాళ్లరేవులోని పిల్లంక, ముమ్మిడివరంలోని కామిని, పి.గన్నవరంలో పోతవరం, రాజోలు లోని కడలి, అమలాపురంలోని తాండవపల్లి, వన్నెచింతలపూడి, ఉప్పలగుప్తం మండలంలో ఉప్పలగుప్తం, కూనవరం, గోపవరం, కాట్రేనికోనలోని దొంతికుర్రు, పల్లంకుర్రు గ్రామాలలో 7పథకాలు అమలు చేస్తారన్నారు. ఈ నెల 14వ తేదీఅంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామస్వరాజ్ అభియాన్ కార్యక్రమంను ప్రధాన మంత్రి నరేంద్రమోడి బీజాపూర్ నుండి ప్రారంభిస్తారని కలక్టర్ తెలిపారు. జిల్లాల్లో వర్కుషాపులు ఏర్పాటు చేసి అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా విద్యార్థులకు కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, స్కాలర్ షిప్స్ నమోదు, బ్యాంకు మరియు ఆధార్ లింకేజ్ చేయాలని సాంఘిక సంక్షేమ శాఖ డిడిని కలక్టర్ ఆదేశించారు. అదే రోజు సియం/ పియం ఇచ్చే సందేశాన్ని ఆయా గ్రామాలలో డైరెక్ట్ లైవ్ ఇవ్వాలన్నారు. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గురించి, ఆయన ఆశయాల గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. ఏప్రిల్ 18వ తేదీన గ్రామాల్లో పరిశుభ్రత డ్రైవ్ నిర్వహించి బహిరంగ మల విసర్జన నిరోధం, గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత, తడి, పొడి చెత్త యూనిట్లు ఏర్పాటుకు స్వచ్ఛభారత్పర్వ నిర్వహించాలని డిపిఓను ఆదేశించారు. గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలకు, అంగన్వాడీ కేంద్రాలు, ఆసుపత్రులకు పరిశుభ్రతలో భాగంగా పెయింట్లు వేయించాలనారు. ఏప్రిల్ 20వ తేదీన ఉజ్వల దివాస్ లో పంచాయితీల్లో ఎల్.పి.జి గ్యాస్ పంపిణీ చేసి గ్యాస్ వాడే విధానంలో భద్రతకు డెమో చేసి చూపించాలని డిఎస్ఓను ఆదేశించారు. ఏప్రిల్ 24వ తేదీన పంచాయితీ రాజ్ దివస్ లో భాగంగా జాతీయ మరియు గ్రామ సభ స్థాయిలో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ క్యాంపైన్ నిర్వహించాలని, దీనిని ప్రధానమంత్రి జబల్ పూర్ నుండి ప్రారంభిస్తున్నందున ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు చర్యలు చేపట్టాలని డిపిఓను ఆదేశించారు. దీనిని గ్రామాలతో పాటు జిల్లా స్థాయిలో నిర్వహించుటకు తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈ నెల 24వ తేదీన పంచాయతీరాజ్ దివస్ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించి ఈ కార్యక్రమంలో పాల్గొంటారని కలక్టర్ తెలిపారు. ఏప్రిల్ 28వ తేదీన గ్రామ శక్తి అభియాన్ కార్యక్రమంను జిల్లా ప్రధాన కేంద్రంలో, ఈ 21 గ్రామాలలో నిర్వహించాలని, డిస్కాం ద్వారా విద్యుత్ కనెక్షన్ ప్రతీ ఇంటికి ఇవ్వాలని, అన్ని గ్రామాలలో ఎల్ ఇ డి బల్బులు ఏర్పాటు చేయాలని కలక్టర్ డిపిఓను ఆదేశించారు. గృహ నిర్మాణాలు పూర్తయిన వాటికి గృహప్రవేశాలు చేయించాలనిహౌసింగ్ పిడిని ఆదేశించారు. ఏప్రిల్ 30వ తేదీన ఆయుష్ మాన్ భారత్ అభియాన్ కార్యక్రమంను నిర్వహించి గ్రామస్థాయిలో దీనిపై అవగాహన కల్పించాలని డియంహెచ్ను ఆదేశించారు. ఈ ఎంపిక చేసిన 21 గ్రామాలలో మిషన్ ఇంద్రధనుష్ ద్వారా కార్యక్రమంను పిల్లలందరికి టీకాలు, చుక్కల మందులు, ఇంజక్షన్లు వేసే కార్యక్రమం నిర్వహించాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు. మే 2 వ తేదీన నిర్వహించే కిసాన్ కళ్యాణ్ కార్యసాల కార్యక్రమంలో రైతులకు వర్కుషాపులు ఏర్పాటు చేసి, డబులింగ్ పార్మర్స్ ఇన్ కం గురించి రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ జెడిని, ఆత్మా పిడిని ఆదేశించారు. మే 5వ తేదీన ఆజీవిక మరియు కౌసల్ వికాస్ మేళా కార్యక్రమం నిర్వహించాలని డిఆర్డిఏ పిడిని ఆదేశించారు. స్వయం సహాయక గ్రూపు మహిళలు, గ్రామీణ యువతతో ఈ కార్యక్రమంలో విజయగాధలు, రోల్మోడల్స్ నిర్వహించాలని డిఆర్డిఏ పిడిని ఆదేశించారు. గ్రామ పంచాయతీలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్లాస్టిక్ వాడకం నిరోధించడానికి చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత గురించి, మరుగుదొడ్ల వాడకం పై ప్రజలకు అవగాహన కల్పించాలని డిపిఓను కలక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు డా.ఎ.మల్లిఖార్జున, జేసి-2 జె.రాధాకృష్ణమూర్తి, డిపిఓ,జెడ్.పి. సిఇఓ ఆర్ గోవిందరావు, డ్వామా పిడి జి.రాజకుమారి, సిపిఓ రత్నబాబు, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్.ఇ ఎం.రాజేశ్వరరావు,ఐసిడిఎస్ పిడి సీతా మహాలక్ష్మి, డిఆర్డిఏ పిడి ఎస్.మల్లిబాబు, హౌసింగ్ పిడి వీరేశ్వరప్రసాద్, డియంహెచ్ఓ డా. యం.చెంచయ్య, సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి, డిఎస్ఓ పి.ప్రసాదరావు, ఆంధ్రాబ్యాంక్ ఎల్డిఎం.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)